నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సర్వేనెంబర్ 523 డబల్ బెడ్ రూమ్‌లు క్రిస్టియన్ పల్లి వద్ద బుధవారం సర్వేను నిర్వహించారు. సీపీఐ(ఎం) ఆధ్వ ర్యంలో క్రిస్టియన్ పల్లి వద్ద గతంలో అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం 310 ఇండ్లను పంపిణీ చేయడం జరిగింది. వారికి పట్టాలు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని సీపీఐ(ఎం)పట్టణ కార్యదర్శి బొర్రె చంద్రకాంత్ అన్నారు. వీటితో పాటు అనేక సమస్యలు అక్కడ సర్వే దృష్టికి వచ్చాయని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు ఆరు గ్యారెంటీలలో సమస్యలు ఉన్నాయని రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అర్హులకు నేటికీ అమలు కావడం లేదని అన్నారు. వీటి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి బేజారు పడుతున్నారని అన్నారు. వీటితోపాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాక కిరాయి ఇండ్లలో ఉంటున్నారని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆరు ఉచిత గ్యారెంటీలు అమల య్యేదాకా అనేక రకాల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సర్వేలో సీపీఐ(ఎం) నాయకులు రాజకుమార్ , అనురాధ, మాణిక్ రావు, నర్సింగ్ రావు , మౌనమ్మ కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో ఎండిపోయిన పంటలను తహసీల్దార్ కిష్ట్యానాయక్ , వ్యవసాయఅధికారి కిరణ్ కుమార్‌లు బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎండిన పంట లను కాకుండా ఉన్న పంటలను కాపాడుకోవాలని అన్నారు. బోరు బావులలో నీరు అడగంటి పోయాయని, రైతులు ఉన్న పంటలను కాపాడు కోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో రాఘవపూర్ గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన సూయ, ఉపాధ్యాయ బృందం సరస్వతి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు దోండ్లపల్లి గ్రామానికి చెందిన టి.గిరిగౌడ్ మండల విద్యాధికారి సుధాకర్ సమక్షంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా గిరి గౌడ్ మాట్లా డుతూ.. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటూ తనకు తోచిన చిన్న చిన్న సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తనకు తోచిన సహాయం అందజేశానని.. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. స్టడీ మెటీరియల్ అందజేసిన గిరిగౌడ్‌ను మండల విద్యాధికారి సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ- జడ్చర్ల

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 ఫలితాలు నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ ద్వారానే నిలుపుదల చేయాలి, మంత్రి వర్గంలో మాదిగలకు చోటు కల్పించాలనే డిమాండ్ తో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. జడ్చర్ల నియోజకవర్గ కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చుళ్ళ వినోద్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణచేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకువస్తామని తెలంగాణాలోని యావాత్తు మాదిగ జాతి సమాజానికి ఇచ్చిన మాటను నిలుపుకోకుండా మాల లీడర్ల ఒత్తిడీ మేరకే నిన్న ఫలితాలను విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్టి విడుదల చేసిన ఫలితాలను ఎస్సీ వర్గీకరణకు అనుసంధానం చేయాలని అన్నారు. మంత్రివర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి మాదిగ, ఉపకులాల ప్రజలు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ దీక్షకు మాజీ ఎంపీపీ లక్ష్మీ శంకర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ సారికా రామ్మోహన్ (జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు) మద్దతుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కొంగళి నాగరాజు మాదిగ,ఖారా?నా వెంకటయ్య మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు దగ్గుల బాల్ రాజ్ మాదిగ,కరాటే శ్రీను మాదిగ,బృందం గోపాల్ మాదిగ,కావలి సత్యం మాదిగ,లింగంపేట్ భీమ్ రాజ్ మాదిగ,ఎంఈఎఫ్ నాయకులు నర్సిములు,చర్లపల్లి కుర్మయ్య మాదిగ, గోపాల్ రావు,గొల్లపల్లి యాదయ్య మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు మాదిగ, బుడగ జంగం నాయకులు కాశీం, సాంబయ్య మాదిగ, చెన్నమ్మ, ముత్యాలమ్మ, శాంతమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎండుతున్న పంటల పరిశీలన



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఎండిపోతున్న పంటలను బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో ఎండలు ఎక్కువగా ఉండటంతో బోరుబాల నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఆరుతడి పంటలను సాగు చేయాలని ఆయన రైతులకు సూచించారు. మార్చి నెలలో ఎండలు విపరీతంగా ఉండటంతో భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో రైతులు సాగుచేసిన వరి , మొక్కజొన్న , వేరుశనగ తదితర పంటలు ఎండిపోవడంతో ప్రభుత్వ ఆదేశాల అనుసారం పంటలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో కూడా ఏఈఓ లు కూడా పంటలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రైతులు ముందు జాగ్రత్త చర్యగా రబీ సీజన్లో ఆరుతడి పంటలనే సాగు చేయాలని సూచించారు. ఆయన వెంట పలువురు గ్రామ పెద్దలు ఉన్నారు.

ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను ఆదుకుంటాం

- కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా చేపడుతున్న ఉదండా పూర్ రిజర్వాయర్‌లో నష్టపోతున్న నిర్వాసిత కుటుంబాలకు అన్ని విధాల మేలు చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డితో కలిసి రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ ఉదండా పూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండ పూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా,ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు, కోల్పోయిన నిర్వా సిత కుటుం బాలకు అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రా లు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను ఏర్పాటు చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశిం చారు. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్లు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పను లకు కొందరు అడ్డుప డుతు న్నారని, భూమి కోల్పోయిన వారికి అపోహలు, భయాన్ని కలుగచేస్తున్నట్లు, ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఉదండాపూర్ రిజర్వా యర్ లో భూమి కోల్పోయిన వారికి ఎక్కువ మొత్తంలో నష్ట పరిహారం అందేలా చూడాలని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తా వించినట్లు, ప్రభుత్వానికి లేఖ రాసి నట్లు తెలిపారు ఉదండపూర్ రిజర్వాయర్ అర్అండ్ఆర్ విషయంలో ఏమై నా సమస్యలు వుంటే ఆర్డీవో దృష్టికి తీసుకు రావాలని అన్నా రు. ఈ సమావేశం లో స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధు సూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,. ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

- ఎక్కువ ఆరోగ్య సమస్యలు మహిళలకే
- పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలి
- అన్నిదానాలకన్నా..విద్యా దానం గొప్పది
- గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చదువుకోవాలి
- డాక్టర్ ప్రతిభ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దేశంలోఎక్కువ ఆరోగ్య సమస్యలు మహిళలకే ఉన్నా యని ప్రతి మహిళా తినే ఆహారాన్ని పోష్టికంగా తీసుకోవాలని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండీ డాక్టర్ పీ. ప్రతిభ సూచించారు బుధవారం మహబూబ్ నగర్ మండలంలోని మాచన్పల్లి గ్రామంలో తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం, మాచన్పల్లి గ్రామ మహిళ సమైక్య సంఘల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినారు నిర్వహించారు. ఈ సెమినార్ మాచన్ పల్లి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు లహరి, మమత ల అధ్యక్షత జరిగిన సెమినార్‌కు డాక్టర్ పీ. ప్రతిభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. భారతదేశంలో క్యాన్సర్ వ్యాధి అత్యధికంగా మహిళలకే వస్తుందని అన్నారు. ఈ వ్యాధి నాలుగు స్టేజీలుగా ఉంటే మన దేశంలో మూడు, నాలుగవ స్టేజి ల్లో ఉందని తెలిపారు దీన్ని అరికట్టడానికి ప్రతి మహిళకు ముందుగానే పరీక్షలు చేసుకోవాలన్నారు. దీంతో పాటు నెలసరి సరిగా రాకపోవడం అత్యధిక మంది రెండు మూడు నెలలకు ఒకసారి నెలసరి కావడంతో గర్భం దాల్చలేకపోతున్నారన్నారు. దీనికి కారణం మహిళలు తినే ఆహారంలో అనేక మార్పులు వచ్చాయని, రసాయన ఎరువులతో పండిస్తున్న పంటల వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని ఈ తిండి వల్ల రక్తహీనత పెరుగుతుందని పేర్కొన్నారు. రోజుకు గ్రుడ్లు, పాలు, ఆకుకూరలు, అధిక శాతంలో తినాలని ప్రతి ఒక్కరి ఇంట్లో చదువు నేర్చుకోవాలని , చదువు దోచుకోవడానికి ఎవ్వరి సాధ్యం కాదని, అన్ని దానాల కంటే విద్యా దానం గొప్పదని అన్నారు. మన పూర్వీకులు సంఘ సంస్కరణ కర్త బడుగు బలహీన వర్గాలకు విద్యా దానం చేయడానికి శ్రీమతి సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదటి పంతు లమ్మగా పేరు ప్రతిష్టలు పొందిందని అన్నారు. ఆమె తన వర్గ ప్రజల్లో ఉన్నవారిని చదివించడానికి రాత్రి బడులు ఎన్నో ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎన్నో అవమానాలకు గురై పల్లెటూర్లలో చదువు నేర్పిన మహా వనిత అని గుర్తు చేశారు. అందరూ చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే పిల్లలు చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదం డ్రులపై ఉందని అన్నారు. పుట్టినరోజు పార్టీలతో చిన్నచిన్న పిల్లలు మద్యానికి అలవాటు పడుతు న్నారని, మన ఇంటిలోని పిల్లలందరినీ మనమే చక్కదిద్దుకోవాలన్నారు.మనం సంపాధించే ప్రతి రూపాయిలు పావలా వంతు భద్రపరుచుకోవాలని అన్నారు. మనం తినే ప్రతి తిండిలో మార్పులు చేసుకోవాలని గుర్తు చేశారు. పని ప్రదేశాలలో మహి ళలకు ఎలాంటి అపాయం జరిగిన అందరూ కలిసి కట్టుగా వాటి పరిష్కారానికి పాటుప డాలన్నారు. మండల మహిళా సమైక్య ఏపీఎం మాధవి, సీసీ నాగలక్ష్మి, మాచన్ పల్లి గ్రామ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అరుంధతి, మాజీ సర్పంచ్, రాధిక, ఉపాధ్యాయులు వెంకటేష్, వెంకట్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీ హనుమంతు మాట్లాడారు. సీనియర్ మహిళా సం ఘం సభ్యులను శాలువాతో సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో వీవోఏలు వరలక్ష్మి, రాజ్య లక్ష్మి, మాజీ అధ్యక్షురాళ్ళు చంద్రకళ, మౌనిక, యా దమ్మ, మం జుల, లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, బోయ పద్మమ్మ, శివ లీల, వెంకటమ్మ ఈశ్వరమ్మ మహిళా సంఘాల సభ్యులు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఆయలు పాల్గొన్నారు.

చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన

- మల్లారెడ్డిపల్లిలో .. సురక్ష పోలీసు కళా బృందం



నవతెలంగాణ - నవాబ్ పేట

జిల్లా ఎస్.పీ డీ.జానకి ఐపీఎస్ ఆదేశాల మేరకు.. నవాబ్ పేట పోలీసు స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో"మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో "సురక్ష పోలీసు కళా బృందం","మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్ టీయూ)", "షీ టీం" సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం ఎ స్ఐ విక్రమ్ ఆ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మీటింగ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కళా బృందం ద్వారా చట్టాలపై అవగాహన ఉండాలని ఆదేశించారు. బాల బాలికలు చదువుపై దృష్టి పెట్టి,విలువలతో కూడిన జీవనవిధానంతో, క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్ లభిస్తుందని ఎస్ఐ విక్రమ్,సురక్ష పోలీసు కళా బృందం, ఏహెచ్ టీయూ, షీ టీం సభ్యులు పాటలతో,మాటలతో విద్యార్థులకు, గ్రామ ప్రజలకు వివరించారు.సైబర్ నేరాల పట్ల అవగా హన కల్పించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోస పూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహ నాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మవ ద్దని, అది సైబర్ మోసం అని తెలుసుకోవాలన్నారు. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీ సులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమా దంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారు తోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను (డ్రగ్స్) విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు.అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని, సమాజంలోని మనం దరం కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో మహ బూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్న ఎస్.పీ డీ.జానకి సంకల్పాన్ని తెలిపా రు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా,అమ్మకాల సమా చారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కు గానీ,జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360కు లేదా drugfreem bnr.police@ gmail. com మెయిల్ కి సమాచారం ఇవ్వాలని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించి నచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ మైనర్లు, లైసెన్సు లేనివారు,మద్యం తాగినవారు ఎలాంటి వాహనం నడిపకూడదని, రోడ్డు ప్రమా దాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని మనందరం నివారించేందుకు కృషి చేద్దామని తెలిపారు. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహి ళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్-100కు ఫోన్ చేసి తెలుపాలన్నారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పీ డీ.జానకి సందేశాన్ని పోలీసులు ప్రజలకు విద్యార్థులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట పోలీసు స్టేషన్ ఎస్ఐ విక్రమ్ తో పాటు సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వారి సిబ్బంది, సురక్ష పోలీసు కళా బృందం సభ్యులు డీ.రాములు, బీ. జగదీష్, శ్రీనివాస్, శివరాములు, ఏహెచ్ టీయు సభ్యుడు వరప్రసాద్, షీ టీం సభ్యుడు రఘువరన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయ డేయిరీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ - వెల్దండ

పెండింగ్‌లో ఉన్న విజయ డేయిరీ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ వెల్దండ మండల పరిధిలోని తిమ్మినసుపల్లి గ్రామ విజయ డైరీ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి , పెద్దాపూర్ విజయ డేయిరీ చైర్మన్ కూన దశరథం తదితరులు బుధ వారం హైదరాబాదులోని విజయ డేయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని కలిశారు. సకాలంలో బిల్లులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిర్విత సమయానికి బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వంతో చొరవ చూపేలా చేయాలని మీరు ఈ సందర్భంగా కోరారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.



మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ 1994లో ఏర్పడ్డ కాలనీలో ఇప్పటివరకు ఎలాంటి కనీస సౌకర్యాలు నోసుకోలేదని పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. బీసీ కాలనీ కి పోవడానికి దారికి అడ్డంగా ప్రైవేట్ వ్యక్తులు గోడలు కట్టుకున్నారని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గోడౌన్ తొలగించడం లేదని కాలనీకి పోవడానికి దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గోడ తొలగించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బీసీ కాలనీలో సీసీ రోడ్లు లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షాలు వచ్చినా బురదతో అనేక ఇబ్బందులు పడుతున్నామని సీసీ రోడ్లు వేయాలని గత పాలకులకు ఇప్పుడున్న పాలకులకు విజ్ఞప్తులు చేస్తున్న పట్టించుకోవడంలేదని నాగర్ కర్నూల్ లో ఏ మూలలో చూసినా సిసి రోడ్లు వేశారని మరి బీసీ కాలనీ వాసులు ఏమి పాపం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీళ్ల రావడంలేదని ఇంటి నెంబర్లు లేవని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సగం చేసి వదిలేసారని అన్ని రకాల సమస్యలతో సతమవు తమవుతున్న బీసీ కాలనీ గురించి పట్టించుకుని వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి స్పందించి కాలనీకి రావాలని తమ బాధలు కష్టాలు కన్నీళ్లు చూడాలని డిమాండ్ చేశారు. దీక్షలకు మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పిడికిల్ల పాపమ్మ మద్దతుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ నాయకులు బాలరాజు అంబేద్కర్ తిరుపతయ్య నిరంజన్ వెంకటయ్య రవి గోపాల్ హేమలత అమృత అంజనమ్మ , రాజేశ్వరి షాహిన్ బేగం హుస్సేన్ బి ఈశ్వరమ్మ వెంకటమ్మ కాశమ్మ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలి'

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హోలీ పండుగ-2025 సందర్భంగా ప్రజల శాంతి భద్రతలను ఆటంకం గలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ డీ. జానకి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.14-03-2025 6:00 గంటల నుంచి 12 గంటల వరకు హోలీ పండుగ జరుపు కోవాలని ప్రజలను తెలిపారు. . ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు , రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధించినట్లు వెల్లడించారు. ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక ,మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్రంగా నేరంగా పరిగణిస్తామని తెలిపారు. పబ్లిక్ రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం వంటివి నిషేదం అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి, హోలీని శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

జనాభాకు అనుగుణంగా.. బడ్జెట్ కేటాయించాలి

- అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువ తకు స్వయం ఉపాధి కోసం రూ.3లక్షలు అందిస్తామని ప్రకటించడం అభినంద నీయమని తెలిపారు. ఈ పథకంకోసం రూ.6వేల కోట్లు కేటా యించడం సంతోషంగా ఉం దని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో మైనార్టీల సంక్షే మం కోసం ప్రణాళి కబద్ధంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల బకాయిలు చెల్లించా లన్నారు. 2021 2025 పీఆర్సీని పరిగణలోకి తీసుకొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయిం చాల న్నారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకంలో ఆర్టీసీ కార్మికులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఆర్టీసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఆర్టీసీ తార్నాక అస్పత్రికి వైద్యకళాశాల హోదా కల్పించి కార్మికుల పిల్లలకు అవ కాశం కల్పించాలని కోరారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ - అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను బుధవారం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సం ఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రాజగంగారెడ్డి దర్శించు కున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్.రాజగంగారెడ్డి మాట్లా డు తూ రాష్ట్రంలో ఉద్యోగుల పెండింగ్ డీఏలు త్వరగా ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రధానో పాధ్యాయుల పదోన్నతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి, జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్, ప్రధానోపా ధ్యాయులు జీ. శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి, హేమలత, అమరేందర్ రెడ్డి, జాఫరుల్లా, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ఆరవ రోజు సెకండ్ ఇయర్ సబ్జెక్ట్స్ మాథ్స్ బోటనీ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు జనరల్ 287 మంది విద్యార్థులకు 280 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 65 మంది విద్యార్థులకు 62 మంది విద్యార్థులు హాజరైనట్లు డెక్ మెంబర్స్ దేవేందర్ రెడ్డి పద్మావతి మేడం చీఫ్ సూపరిండెంట్ కె హెచ్ డి రాజు డిపార్ట్మెంట్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రభుత్వం కల్పిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్‌పై 25శాతం రాయితీని ప్రజల వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ యాదయ్య సూచించారు. ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రాపర్టీ పన్నులు పూర్తిగా చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరిం చాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కట్టిన ప్లాట్లకు భవిష్యత్తులో నిర్మాణానికి పర్మిషన్ తీసుకోవడానికి ఎంత ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. మున్సిపల్ కమిషనర్ శశిధర్ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో మొత్తం 3,788 ప్లాట్లు ఉండగా వాటిలో 2,755కి పేమెంట్ చెల్లించారని, ఇంకా 1033 ప్లాట్లకు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో ఉపాధి పనులు చేపట్టాలి



నవతెలంగాణ- ఆత్మకూర్

మున్సిపాలిట్లీలో ఉపాధిహామీ పనులు చేపట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివలీల డిమాండ్ చేశారు. ఆత్మకూరు పట్టణంలో బుధవారం సంజీవ నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక వార్డుల్లోని సమస్యలను పరిష్క రించాలని, పొదుపు సంఘాలకు ఇస్తున్న పావుల వడ్డీ ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పథకాన్ని తొలగించడంతో మున్సిపాలిటీలో భూ మిలేని నిరుపేదలు ఆత్మీయ భరోసా పథకానికి దూర మవుతున్నారన్నారు. కావున మున్సి పాలిటీలో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత మ్మ, జరీనా, మహేశ్వరి, సీపీఎం యువజన సంఘ నాయకులు ఏండీ.ఇస్మాయిల్, భారతీయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి

కేంద్రం ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐటీసీ ఐసీడీఎస్ ను నిర్వీయం చేయాలని చూస్తుందని, అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం అనే చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ విధానాన్ని అమలు పరిస్తే ఐసిడిఎస్ స్వతంత్రంగా ఉండదని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం బుధవారం అంగన్వాడి యూనియన్ వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పుట్ట ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన జాతీయ విద్యా విధానంతో ఐసిడిఎస్ వ్యవస్థ మూతపడే పరిస్థితికి దారి తీస్తుందన్నారు. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా మార్చి 17, 18 తేదీలలో రెండు రోజులు 48 గంటల సమ్మెకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో అంగన్వాడీలకు రూ.18వేల వేతనం ఇస్తామని ప్రకటించారన్నారు. నేటికీ హామీని అమలు చేయకుండా అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయించుకుంటుదన్నారు. మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చినా వారికి పది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ పాఠశాలల వలె అంగన్వాడీ సెంటర్లో కూడా వేసవి సెలవులు ఇవ్వాలని వేతనాలు ప్రతినెల 1వ తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం చేయాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ జిల్లా నాయకులు నాగేంద్రమ్మ రాజేశ్వరి శారద రేణుక లత రామచంద్రమ్మ సంగీత భారతి ఈశ్వరమ్మ విజయ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సాగునీరివ్వండి

- ఎమ్మెల్యే జీఎంఆర్‌కు సీపీఎం నాయకుల వినతి

నవతెలంగాణ - మదనాపురం



కొత్తకోట మదనాపురం మండలాల రైతులకు చెందిన ఏనుగుంట రిజర్వాయర్ కాలువల మరమ్మతులను వెంటనే చేపట్టి అయకట్ట ద్వారా పంట పొలాలకు నీరు అందించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.జబ్బార్ ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు, గ్రామాల రైతులు పంటలకు సాగునీరు అందించాలని వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుగుంట రిజర్వాయర్ నుం డి కొత్తకోట మదనాపురం మండలాల్లోని ఆయా గ్రామాల రైతుల పంట పొ లాలకు 10 కిలోమీటర్ల మేర కాలువలు ఉండి నీరు అందించలేని దుస్థితి ఏర్పడిందని వాపోయారు. పేరుకు త్యాగం చేస్తున్నామంటూ ప్రగల్బాలు పలికిన నేతలకు రైతుల పంటలు ఎండిపోవడం ఎందుకు కనిపించడం లేదాని ఎద్దేవా చేశారు. కాలువల్లో జమ్మూషిల్పు, ముళ్లకంప చెట్లు ఉండిపోవడంతో రిజర్వాయర్ నీళ్ల అందక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ చూపించి ఆయకట్టు కాలువలకు మరమ్మతులు చేయించి నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీఎస్ గోపి,మండల కార్యదర్శి వెంకట్రాములు, మండల నాయకులు, వెంకటేష్, చెన్నయ్య రైతులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు

నవతెలంగాణ - వీపనగండ్ల



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల అంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండల కేంద్రంలో రత్నగిరి కాలనీలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రత్నగిరి కాలనీ 16 సంవత్సరాల నుంచి రేషన్ షాప్, ప్రాథమిక పాఠశాలకు నోచుకోవడం లేదన్నారు. రేషన్ బియ్యం కోసం 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామానికి వెళ్తున్నారన్నారు. విద్యార్థులు పాఠశాల లేకపోవడంతో అయ్యవారిపల్లికి వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్ప డిందన్నారు. రత్నగిరి కాలనీ స్మశాన వాటికలో బండ ఉండడంతో శవాలను పూడ్చడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్మశాన వాటిక స్థలంలో మట్టి నింపి ఎత్తు పెంచాలన్నారు. సమస్యలు అనేకసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి పాఠశాలను, రేషన్ షాప్ ను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో కాలనీవాసులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెం కటేష్ మండల కమిటీ సభ్యులు జి.వెంకటస్వామి, ఎం.వెంకటస్వామి,, బాలస్వామి ,చెన్నమ్మ చిట్టెమ్మ దేవమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వమే కాదు

నవతెలంగాణ-మదనాపురం



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీది ప్రజా ప్రభుత్వమే కాదని ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిదులు అన్నారు. బుధవారం మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తమ బిల్లుల సాధనకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సందర్భంగా స్థానిక పోలీసులు వారిని ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్లుల సాధన కోసం ఆరాటపడుతున్న తమను అక్రమ అరెస్టులు చేయించి కాంగ్రెస్ పెద్దలు అత్యంత ఆరాట ఆనందం చెందటం సిగ్గుమాలిన చర్యగా ఉందన్నారు. అరెస్ట్ అయిన వారిలో సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు రామన్ పాడ్ కురుమూర్తి,మాజీ సర్పంచులు కోట్ల తిరుపతయ్యటికే కృష్ణ,చుక్క శివ శంకర్,శంకరమ్మ పేట రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

పాఠశాల ఆవరణలో 33/11 కేవీ తీగలు



పాఠశాల వరండాలో రెండు తరగతులకు పాఠాలు బోధిస్తున్న ఒకే ఉపాధ్యాయుడు

- భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- సరిపడ తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ఇబ్బందులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకుల డిమాండ్



పాఠశాల ఆవరణలో ఉన్న 33/11కేవీ విద్యుత్ స్తంభం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని చెట్లమీదుగా 33/11 కేవీ విద్యుత్ తీగలు ఉండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి వరకు కొనసాగుతుండగా 63 మంది విద్యార్థులు విద్యలభ్యసిస్తున్నారు. వారికి సరిపడ తరగతి గదులు, ఉపాధ్యాయులు లేక పోవడంతో పాటు విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన ఊరు మనబడి పథకం కింద పాఠశాలకు రూ.45 లక్షలు మంజూరు కాగా పాఠశాల పాత భవనం ఎత్తుపెంచి ఆర్‌సీసీ వేయడంతో పాటు మూత్రశాలలు, మరుగు దొడ్లు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్లు, గేటు ఏర్పాటు చేయడంతో పాటు వరండాలకు ఇనుప పంచులు ఏర్పాటు చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల పనులు పూర్తి కాకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వాష్ బేసిన్ ఏర్పాటు చేశారు కానీ నల్లాలకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. పాఠశాల కాంపౌండ్ వాల్ ఎత్తు తక్కువ ఉండడంతో మద్యం ప్రియులు రాత్రి వేళలో పాఠశాలలోకి వచ్చి మద్యం తాగి సీసాలు పడేయడం తో గాజు పెంకులు గుచ్చుకుంటున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల పైపులు పగలగొట్టి ఆవరణలో ఉన్న నల్లాపైపులు ఎత్తుకెళ్లినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం

పాఠశాలల ఆవరణలో 33/11 కేవీ విద్యుత్ తీగలు ఉండడంతో గాలి వీచినప్పుడు చెట్ల కొమ్మలు తగిలి మంటలు చెలరేగుతున్నాయని దీంతో ఎప్పుడు విద్యుత్ తీగలు తెగిపడి ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయులు, గదుల కొరత

మొత్తం ఏడు తరగతులకు ఆరుగురు ఉపాధ్యాయు లకు గాను ముగ్గురు మాత్రమే ఉన్నారు. దీంతో ఉన్న ఉపాధ్యాయులు ఒకేసారి రెండు మూడు తరగతులు బోధిస్తున్నారు. ఎవరైనా ఉపాధ్యాయులు సెలవుపై వెళితే మరి ఆరోజు పరిస్థితి దారుణంగా ఉంటుంది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని విద్యార్థుల తల్లి దండ్రులతో పాటు ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఉపాధ్యాయుల కొరతతో గ్రామస్తులంతా కలిసి వేతనం చెల్లిస్తూ ఓ విద్యా వలంటీర్లు ఏర్పాటు చేశారు. పాఠశాలలో మొత్తం 7 గదులు ఉంటే ఒకటి ఆఫీస్ రూంకాగా, రెండు గదుల్లో అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి మిగతా నాలుగు గదుల్లో ఏడు తరగతులను నిర్వహించాల్సి రావడంతో వరండాతో పాటు ఒక్కో గదిలో రెండు తరగతుల విద్యార్థులను కూర్చొ బెట్టి పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ తీగలను తొలగించాలని అనేక దఫాలుగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు జిల్లా స్థాయి అధి కారులకు, ప్రజాప్రతినిధులకు, విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సీపీఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి మండల అధికారులకు విన్నవించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాఠశాలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లి దండ్రులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు



పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల బోధనాకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. టీచర్లను నియమించాలి. మరుగుదొడ్లు, మూత్రశాల కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నాం. పనులు పూర్తి చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలి.

- గాయత్రి, 5వ తరగతి

భయం భయంగా ఉంటున్నాం



పాఠశాలలో 33/11 కేవీ విద్యుత్ తీగలు ఉండడం వల్ల వర్షాకాలంలో చెట్ల కొమ్మలు తగలడం, గాలికిరెండు తీగలు కలువడంతో మంటలు వస్తున్నాయి. తీగలు ఎప్పుడు తెగిపోతాయేమోనని భయంగా ఉంటున్నాం.

-అశోక్, 6 తరగతి

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళాం



పాఠశాలలో ఖాళీగా ఉన్న 3 ఎస్టీటీ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా అధికారుల దృష్టికి, విద్యుత్ తీగలు తొల గించాలని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

-శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు

పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలి



పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో ాగంగా నిర్మించిన మరుగుదొడ్లు , మూత్రశాలల పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి, కాంపౌండ్ ఎత్తు పెంచి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. పాఠశాలలో నెల కొన్న సమస్యలను జిల్లా అధికారులు పరిష్కరించాలి.

-నిరంజన్, సీపీఎం మండల కమిటీ సభ్యులు

పంటల నమోదు పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ ఆదర్శ్ సురభి



కంచిరావుపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ- పెబ్బేరు

జిల్లాలో డిజిటల్ క్రాప్ బుకింగ్ (పంటల నమోదు) సర్వే పక్కాగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండలంలోని కంచి రావుపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. నాగరాజు అనే రైతు పొలం వద్ద పంట వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న పంటకు సంబంధించిన అన్ని వివరాలను పక్కాగా క్రాప్ బుకింగ్ సర్వేలో నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుతో మాట్లాడుతూ ఏ రకం వరి వేశారు, పంట సాగు చేయడానికి అనుకూలమైన వాతావరణం ఉందా, నీటి వనరుల కోసం దీనిపై ఆధారపడ్డారు, ఎరువులు ఎక్కడ కొంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి

జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పను లను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, పెబ్బేరు మండల పరిధిలోని కంచి రావుపల్లిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్తకోట జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాలలో సిబిఎఫ్ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, బాలికల పాఠశా లలో డిఎంఎఫ్‌టి నిధులతో నిర్మిస్తున్న తరగతి గదు లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి జెడ్పిహెచ్ఎస్ లో డిఎంఎఫ్‌టి నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్లను నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవిందు నాయక్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మీ, పంచాయతీరాజ్ ఏఈలు నరేష్, కార్తీక్, ఏవో షేక్ మున్న ఇతర శాఖ అధికారులు ఉన్నారు.

కల్వరాల గ్రామానికి డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండలంలోని కల్వరాల గ్రామానికి డీఎంఎఫ్‌టి నిధుల నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి రూ.17 లక్షలు మంజూరు చేసినట్లు నాగర్ కర్నూల్ పర్యాటక అధికారి కల్వరాల నరసింహ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ నిర్మాణం గురించి వివరించగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని అందులో భాగంగా జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి రూ.13 లక్షలు , డ్రైనేజీ నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరు చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేద ముస్లింలను ప్రభుత్వం ఆదుకోవాలి

- జన సమితిజిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష

నవతెలంగాణ- వనపర్తి



రాష్ట్ర ప్రభుత్వం రంజాన్‌ను పురస్కరించుకొని నిరుపేద ముస్లీంలకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ పాష కోరారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో మాట్లాడుతూ రంజాన్ మాసంలో మజీదులను ముస్తాబ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకు యువతీ యువకులకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలను ఓట్లకు మాత్రమే వాడుకోకుండా అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇమామ్, మౌజన్‌లకు ప్రతి నెల వేతనాలు ఇచ్చేదని,మూడు నెలలుగా వారికి వేతనాలు ఇవ్వక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు. పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫాలను వెంటనే పంపిణీ చేయాలని, మసీదులలో ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎం.డి. చాంద్ పాష, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

పేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా కృష్ణవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ -మదనాపురం

నారాయణపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి నియమింప బడ్డారు. నారాయణపేట జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతం పార్టీ ఎదుగుదల కోసం, ప్రభుత్వ విధానాన్ని ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర కమిటీ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కృష్ణ వర్ధన్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఇంఛార్జిగా నియమించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్ సురభికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శ పాఠశాలల దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తు తేదీ ఈ నెల 20 వరకు పెంచినట్లు ఆదర్శ పాఠశాల పెబ్బేర్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేశ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు తేదీ ఈనెల 10 వరకే ఉం ఉండగా దాన్ని 20వ తేదీకి పెంచినట్లు తెలిపారు. అలాగే ప్రవేశ పరీక్ష తేదీని ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 20 తేదీకి పెంచి నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు.

వికలాంగులకు చట్టబద్ధత కల్పించాలి

- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ

నవతెలంగాణ-వీపనగండ్ల



వికలాంగులకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో వికలాంగులకు స్థానిక సంస్థల నామినేటెడ్ పోస్టులు కల్పించి ,చట్టబద్ధత కల్పించాలంటూ బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు మండల, జిల్లా పరిషత్లలో రెండు నామినేట్ పోస్టులు ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికల సమ యంలో హామీ ఇచ్చిన పెన్షన్ల పెంపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది దాటిన పెంచిన పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. పెరిగిన ధరలకు కనుగు ణంగా కుటుంబాన్ని పోషించడం వికలాంగులకు భారమై ఆందోళన చెందు తున్నారన్నారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రతం అవుతున్నాయని కూలీలు ఉదయం తొందరగా వచ్చి పనులు చేసి త్వరగా ఇంటికి వెళ్లే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయని పనుల దగ్గర తగు జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బ తగలకుండా చేసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, టెంట్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చెల్లపాడు గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఖాళీ కవర్లు ఎందుకు ఉంచారని ప్రైమరీ బ్లడ్‌లో వచ్చిన మొక్కలను నాటాలని, వాటి ఎదుగుదలకు తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీఓ రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పాదిల రామయ్య



నవతెలంగాణ-బిజినపల్లి

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చిన ప్రకారం నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పాదిల రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బిజినపల్లి ఎమ్మార్వో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక రకాల అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి నిరుద్యోగులను నట్టేట ముంచడానికి తెలంగాణ కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువతులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని మోసం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలవుతున్నా నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో యువకులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని అసెంబ్లీ సమావేశాల్లో యువకులకు ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతి గురించి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజినపల్లి శాఖ కార్యదర్శి చంద్రశేఖర్, హనుమంతు ఉన్నారు.

'ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి'



నవతెలంగాణ - వంగూరు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా భావించాలని విద్యా చైర్మన్ ఆకునూరు మురళి సూచించారు. బుధవారం మండలం లోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండడం చేత విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడం జరుగుతుందని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గమనించాలన్నారు. మొదటగా ప్రభుత్వ ఉద్యోగుల పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లయితే వేరే వారికి నమ్మకం కలిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించే అవకాశాలుంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, ఎంఈఓ మురళీమోహన్ ఆచారి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్



నవతెలంగాణ -బిజిపల్లి

జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో రోగులకు జాతీయ ప్రమాణాలు పాటిస్తూ సూచించిన అన్నిరకాల వ్యాధులకు మెరుగైన సేవలన్నీ అందించాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. వైద్యులు క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని అన్ని ఆరోగ్య సేవలు ఈ ప్రాంతంలోనే, రోగులకు మెరుగ్గా అందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన విధంగా జాతీయ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అన్ని రకాల ఆరోగ్య సేవలు రోగులకు అందించాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సాధారణ పరీక్షలతో పాటు రక్త పరీక్షలు చేయాలని, అదేవిధంగా చిన్నారులకు ప్రభుత్వం సూచించిన వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయాలని, గర్భిణీలకు ఆస్పత్రిలోనే ప్రసవం, ఇతర సేవలు అందించే విధంగా ప్రతి ఆరోగ్య సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యులు డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ తేజస్విని, డాక్టర్ మేఘనా రెడ్డి, డాక్టర్ నారాయణస్వామి, ఆరోగ్య పర్య వేక్షకులు బాలమణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

నవోదయలో బాల సంసాద్



నవతెలంగాణ-బిజినపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో బుధవారం బాల సంసాద్ అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యాలయంలోని 6, 7, 8వ తరగతుల విద్యార్థులు పార్లమెంట్‌లో జరిగే సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు తమ వేష భాషలతో, వారి డైలాగులతో, భావవ్యక్తీకరణతో అద్భుతం ఆహుతులను అలరించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో స్థానిక చరిత్ర అధ్యాపకులు వడ్ల భాస్కరాచారి ప్రారంభోపన్యాసం చేస్తూ బాలసంసాద్ ముఖ్య ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఈఎస్ కంపెనీ జనరల్ మేనేజర్ కెవి.రామన్, బిజినపల్లి మండల విద్యాశాఖ అధికారి పి.రఘునందన్ శర్మలు పాల్గొన్నారు. ఈ బాల సంసాద్ కార్యక్రమంలో పార్లమెంట్‌లో నిర్వహించే సన్నివేశాలు అన్నీ కూడా ఒక గంటలో విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, నూతన మంత్రుల పరిచయం, ప్రశ్నోత్తరాల సమయం, బిల్లుని ప్రవేశపెట్టి ఆమోదించుట తదితర అంశాలను చాలా చక్కగా విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథులు కె.వి. రామన్ ప్రసంగిస్తూ ప్రతిష్ఠాత్మక నవోదయ విద్యాలయం చదువుతున్న బాల బాలికలు బాలసంసాద్‌లో చాలా చక్కటి ప్రతిభను ప్రదర్శించారని, విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి పదును పెట్టే నవోదయ లో విద్యార్థులు అన్నీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈఓ ప్రసంగిస్తూ విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని, విద్యార్థులు కేవలం ఇంజనీర్లు, డాక్టర్లే కాకుండా చట్ట సభలలో ప్రవేశించి, చట్ట నిర్మాణంలో భాగస్వాములై ప్రజాస్వామ్యం ను బలో పేతం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకంలో భాగంగా వివిధ కార్యక్రమాలతో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం అతిథులను శాలువా, జ్ఞాపకాలతో సన్మానించారు.

ఒంటరి ఆడపిల్లకు న్యాయం చేయండి..

- రేవంత్ మిత్రమండలి కార్యవర్గ సభ్యులు పెరుమళ్ళ జంగయ్య

ఊరుకొండ :

మండల పరిధిలోని జగబోయినపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళ ఏలుగొండ కవిత భర్త కృష్ణారెడ్డిని మోసం చేసి వ్యవసాయ పొలాన్ని అక్రమంగా కొంతమంది పట్టా చేసుకోవడమే గాక తనకు న్యాయం చేయాలని వచ్చిన మహిళ దగ్గర రూ.12 లక్షలు తీసుకొని మోసం చేసిన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ ఎంపీల సపోర్టుతో నిరుపేద కుటుంబాన్ని మోసం చేయడం సరికాదని రేవంత్ మిత్ర మండలి కార్యవర్గ సభ్యులు పెరుమళ్ళ జంగయ్య అన్నారు. బుధవారం జగబోయినపల్లి గ్రామంలో గత 43 రోజులుగా న్యాయం కావాలంటూ ఒంటరి మహిళ ఎలుగొండ కవిత చేస్తున్న దీక్షకు రేవంత్ మిత్రమండలి కార్యవర్గ సభ్యులు పెరుమళ్ళ జంగయ్య మద్దతు తెలిపి మాట్లాడుతూ కవిత భర్త కృష్ణారెడ్డి సొంత పొలాన్ని మాయమాటలు చెప్పి బెదిరించి.. తన పేరుపై ఉన్న పొలాన్ని అతని తల్లి పేరు పట్టా మార్పిడి చేయిస్తానని, తనను నమ్మించి పక్క గ్రామమైన వ్యక్తిపై కుట్రపూరితంగా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి.. పట్టా మార్పిడి చేయించారు. ఇది తెలుసుకున్న కవిత గ్రామస్తుల ముందు నిలదీయగా పొలాన్ని తిరిగి పట్ట మార్పిడి చేసే క్రమంలో రూ.12లక్షలు కృష్ణారెడ్డి అక్కగారైన వినోదకు తల్లి అయిన లక్ష్మమ్మకు మధ్యవర్తిగా ఉండి డబ్బులు అవసరాల కోసం కోడలితో తీసుకొని.. వారికి ఇవ్వ కుండా తన దగ్గరే ఉంచుకొని ఇవ్వమని అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారు. భయభ్రాంతులకు గురైన కవిత న్యాయబద్ధంగా శాంతియుతంగా రచ్చబండ ముందు 43 రోజులుగా న్యాయంగా తనకు రావాల్సిన డబ్బుల కోసం దీక్ష చేస్తుందనీ స్పష్టం చేశారు. కవితకు మద్దతు తెలిపిన వారితో నేరటి జంగయ్య, రాష్ట్ర క్రీడాకారుల అసోసియేషన్ కమిటీ మెంబర్ తెరుమటి రాజు, బీజేపీ సీని యర్ నాయకులు తాడెం, చిన్న కేతావత్ మధు, కేవీపీఎస్ కార్యదర్శి ముత్తిగారి రవి తదితరులున్నారు.

శ్వాస ఆడక బండి గోవింద్ మృతి

నవతెలంగాణ-పెద్ద కొత్తపలి

మండల పరిధిలోని చంద్రకల్ గ్రామానికి చెందిన బండి గోవిందు(50) అనే వ్యక్తి మద్యం సేవించి అన్నం తింటున్న క్రమంలో గొంతులో అన్నం అడ్డొచ్చి శ్వాస ఆడక తన ఇంటి ముందు బోర్లపడి మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. బుధవారం మృతుని కుమారుడైన బండి సిద్ధార్థ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ధర్నా



నవతెలంగాణ - బల్మూరు

గ్రామాలలో నెలకొన్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్ పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై ఆయా కాలనీలలో సర్వే నిర్వహించామని, ప్రజల ను విచారించి సమస్యలు తెలుసుకున్నామన్నారు. గ్రామాలలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతి వంటి కనీస అవసరాలను వెంటనే రిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీకాంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు ఎండి.లాల్ మహమ్మద్, గ్రామ కార్యదర్శి ఎండి.బాబర్, బాలు, నాగయ్య, మధు, ఆంజనేయులు, బాలీశ్వరయ్య, కృష్ణ, భాష, రాజు, గ్రామాల ప్రజలున్నారు.

చెంచుల అభివృద్ధిపై..

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వనమయూరి గెస్ట్ హౌస్ లో కలెక్టర్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ఆధ్వర్యంలో గవర్నర్ పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను, చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెంచు కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, హౌసింగ్, తాగునీరు, రహదారి సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలను మెరుగుపరచేందుకు వివిధ ప్రణాళికలు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అప్పాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాపూర్, భౌరాపూర్, ఈర్లపెంట, సంగిడి గుండాల, మేడిమల్కల చెంచు పెంటలలో నివసించే ప్రజలకు కావలసిన కనీస సదుపాయాలను కల్పించేందుకు సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ అధికారులు చెంచుపంటలలో చెక్ డ్యామ్‌లు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, బావులను తవ్వించాలని, పాఠశాలలో కనీస సదుపాయాలైన నీటి వసతి కరెంటు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెంచుపెంటలలోనీ ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కో అధికారులకు సూచించారు. సమావేశంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీడీఏ పీవో, గిరిజన కార్పొరేషన్, డీఆర్‌డీఓ, డీటీడీఓ, రెడ్‌కో శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూమిని వెంటనే పంపిణీ చేయ్యాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో బన్సీలాల్‌కి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో గత సంవత్సరం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, సర్వే నెంబరు 22, 27లో గుడిసెలు వేసుకుని దాదాపు 40 రోజుల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించామని ఆర్డీఓ కార్యాలయం దగ్గర పాదయాత్ర నిర్వహించి ఆర్డీఓకు, పెంట్లవెల్లి మండల కేంద్రం ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చామన్నారు. పేదలందరూ ఇళ్లస్థలాలు కావాలని వ్యక్తిగత దరఖాస్తులు కూడా ఇచ్చామని నేటికి ఆ సమస్య పరిష్కారం కాలేదని కుటుంబాలు పెరుగుతాయి. ఇళ్లస్థలాలు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ చాలీచాలని వేతనాలతో పూట గడవని పరిస్థితిలో కిరాయి ఇళ్లలో ఉంటూ కిరాయిలు చెల్లిస్తూ తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారని కాబట్టి ప్రభుత్వం 20ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిని నేటికీ ఇళ్లస్థలాలకు పంపిణీ చేయలేదు. రేక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని తక్షణమే ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామని, దానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.దశరథం, మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, తిమ్మస్వామి, గుండమ్మ పసుపుల లక్ష్మి, నాగమణి, చెన్నమ్మ, గోవిందమ్మ, పెంటయ్య తొండ లక్ష్మన్న, లక్ష్మి, ఖాదర్‌బి ఉన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి



నవతెలంగాణ- వంగూరు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాలస్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధి కూలీలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కరువైనాయి,



ఎండాకాలంలో కనీసం మంచినీళ్ల కూడా పెట్టకుండా కూలీలతో పనులు చేయిస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు రూ.600, 200 పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని, ఓఆర్ఎస్ పాకెట్లు కూలీలకు సప్లై చేయాలని, గాయాలు తగిన కూలీలకు ప్రథమ చికిత్స చేయించి, వైద్య ఖర్చులు అందజేయాలని, గాయాలు తగిలిన కూలీలు పనిచేయలేని స్థితిలో ఉన్నచో వారికి మాస్టర్‌లో హాజరువేయాలని కోరారు. వీటితోపాటు ఉప్పలపాడు గ్రామంలో మరిన్ని సమస్యలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, తిరుపతయ్య, జ్యోతి, రాములమ్మ, వెంకటమ్మ, తదితర కూలీలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభించాలి..

ఉప్పునుంతల : మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతల నాగరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కార్మికుల సమస్యలపై అధ్యయనం, సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు అందజేయాలని కోరారు. పెరిగిన ధరల కనుగుణంగా ఉపాధి కార్మికుల కూలి రేట్లను పెంచాలి. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రాంబాబు, జహంగీర్, తిరుపతయ్య, బాలయ్య శీను నివాస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచులు, వీఆర్ఏ వారసులను అరెస్టు



నవతెలంగాణ-ఉప్పునుంతల

మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఏ వారసులను అరెస్టు చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో మాజీ సర్పంచులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం ఏమాత్రం తగదని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు అప్పటినుంచి ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి బిల్లులు కూడా చెల్లించకుండా మాజీ సర్పంచులను వేధింపులకు గురి చేయడం చాలా రోజుల నుంచి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని గ్రామాలలోని సర్పంచులు ఎంతో చురుకుదనంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపియాలానే ఉద్దేశంతో పనిచేశారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం మీద కక్షపూరితకంగా అవలంబిస్తూ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థ ఎలక్షన్‌లో నిర్వహించకుండా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా గతంలో నాటిన హరితహారం చెట్లకునీళ్లు దోమలమందు బ్లీచింగ్ పౌడర్ పిచికారీ మౌలిక వసతులు గాని గ్రామాలలో చెయ్యడం లేదన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఏ ఒక్క అధికారి కూడా గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్ల సంఘం ప్రెసిడెంట్ బాలు నాయక్, బొట్టు పర్వతాలు, రవి, కృష్ణయ్య, సర్వేశ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీను, చిన్న జంగయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులు అరెస్టు..

మండల కేంద్రంలో బుధవారం వీఆర్ఏ వారసులను హైదరాబాద్ గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరిన వీఆర్ఏ వారసులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినా సతీష్, చాంద్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి వీఆర్ఏ తండ్రుల వారసత్వం వారసులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులు గా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రిన్సిపాల్‌గా లవిన్, కలెక్టర్‌గా గౌతం, డీఈవోగా ధన్విన్ తేజ, ఎంఈఓ గా అభిలాష్, వైస్ ప్రిన్సిపాల్‌గా అద్విత్ మంజిత్, మరో 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలని అలరించాయి. ఉత్తమంగా బోధించిన విద్యార్థిని ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో...

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శనాచార్యులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి డీఈఓగా ఏ.రిషి కుమార్ ఎంఈఓగా ఎస్.అఖిల్ కుమార్ ప్రధానోపాధ్యాయులుగా కె.పల్లవితో పాటు 9 మంది బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమంగా బాధ్యతలు నిర్వహించిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శనాచార్యులు ఉపాధ్యాయిని వసీమ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ- తెలకపల్లి

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో కైలాస చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చేయడం ద్వారా వచ్చే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహాలు చేసినట్లయితే రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమాన విధించడం జరుగుతుందని చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామంలో అన్ని శాఖల అధికారులు బాలవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల గౌడ్, ఆశా కార్యకర్తలు, కోనేరు సంస్థ కమ్యూనిటీ పబ్లిలేజర్ రజిత, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎం స్వామ్య, అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతీ, గ్రామ మహిళా సంఘాల సభ్యులు , పంచాయతీ కార్యదర్శి సుమలత, ఆశ కార్యకర్తలు జయమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శివ వర్మ



నవతెలంగాణ-కొల్లాపూర్

యూత్ డిక్లరేషన్ హామీలను అమలు పరుస్తూ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్‌లో యువజన, క్రీడా రంగాలకి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివ వర్మ కోరారు.కొల్లాపురం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు, ఓఎస్‌డీ కృష్ణయ్యకి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే వార్షిక బడ్జెట్‌లో యువజన రంగానికి, క్రీడారంగానికి అధిక నిధులు కేటాయించాలి. ఎన్నికలలో ఇచ్చిన యూత్ డెక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీగా కోరుతున్నాం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువత ప్రతిఒక్కరికి రూ.4వేలు ఇవ్వాలి. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులున్నారు. వీరందరికీ నిరుద్యోగ భృతికై నిధులు కేటాయించి అమలు చేయాలన్నారు. యూత్ రూరల్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల గ్రాంట్ కేటాయించాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో, గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర వరప్రసాద్, నాయకులు సాయికుమార్, రాజకుమార్, సంజు, భాష పాల్గొన్నారు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మండల నాయకులు చిటికెల సైదులు



నవతెలంగాణ -తెలకపల్లి

మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు చిటికెల సైదులు అన్నారు. బుధవా రం సీపీఐ(ఎం) సర్వేలో భాగంగా మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చేరు కున్నవారు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పాలకులు కంటి తుడుపు చర్యగా ఉండకూడదని తెలిపారు. ఇండ్లు లేని వారిని గుర్తించి న్యాయబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా వికలాంగులకు వృద్దులకు పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి కొంగరి కాషన్న, అల్వాలా కృష్ణయ్య, చాకలి నిరంజన్, కప్పు కృష్ణయ్య, బోయ శాంతమ్మ పాల్గొన్నారు.

ప్రవేశాలు దరఖాస్తుల గడువు పొడిగింపు

నవతెలంగాణ-కోడేరు

తెలంగాణలోని మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును పొడిగించటంతో పాటు ఎంట్రెన్స్ ఎగ్జామ్ తేదీని మార్చారని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ కే.రాఘవేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 13వ తేదీన ఎగ్జామ్ జరగాల్సి ఉంది. కానీ ఈ తేదీని ఏప్రిల్ 20కి వాయిదా వేశారనీ, ఈ నోటిఫికేషన్ ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలను కల్పించనున్నారు. ఎంట్రెన్స్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు 6వ తరగతిలో కొత్తగా ప్రవేశాలు కల్పించడంతో పాటు 7-10 తరగతుల్లోని ఖాళీ సీట్లను కూడా భర్తీ చేస్తారనీ తెలిపారు. ఇప్పటికే విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తుల గడువును మార్చి 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేస్తాం..!

- విజయ డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

విజయ డైరీ ద్వారా పాడి రైతులకు రావలసిన పెండింగ్ బకాయిలను ఈనెల చివరినాటికి విడుదల చేస్తామని విజయ డైరీ చైర్మన్ గుప్త అమిత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు రైతు సంఘం నాయకులు కిషోర్ తెలిపారు. హైదరాబాదులోని విజయ్ డైరీ కార్యాలయంలో చైర్మన్‌తో బుధవారం కల్వకుర్తి ప్రాంతానికి చెందిన రైతు సంఘం నాయకులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టి ఇచ్చారు. తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు మనకోసం కిషోర్, వెంకట్ రెడ్డి, కాజా పాషా, రఘు మా రెడ్డి, శివకుమార్ తదితర నాయకులు కలిసి ఆయనతో చర్చించారు. ఆ తర్వాతనే రాష్ట్రంలోని అన్ని ఉత్పత్తి దారుల సంఘాల అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేసి ధర విషయం చర్చిస్తామని చైర్మన్ తెలిపారు. దానికి కట్టుబడి ఉండాలని తెలియజేస్తూ మార్కెటింగ్‌లో పాల రైతులను భాగస్వామ్యం చేయాలని, పాల రైతుల సమావేశాలు డివిజన్ వారీగా ఏర్పాటు చేసి వారికి విజయ డైరీ ప్రొడక్ట్స్ ని అందుబాటులో ఉంచి, ప్రచారం చేయడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి కోరారు. ఉపాధ్యాయ సంఘాల సహకారంతో విజయ డైరీ ఉత్పత్తులని ప్రచారంలో పెట్టాలని, దానికి ఒక సదస్సు నిర్వహించాలని కోరారు. విద్యార్థు లకు ప్రేయర్‌లో కూల్ డ్రింక్స్ వద్దని విజయ డైరీ బట్టర్ మిల్క్, బాజా మిల్క్ ముద్దని విజయ డైరీ సిబ్బంది ద్వారా ప్రచారం నిర్వహించాలని కోరారు. ప్రతినెల మార్కెటింగ్ ఏజెంట్ల పనితీరుపై సమీక్ష ఉండాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

నవతెలంగాణ-పెద్ద కొత్తపల్లి

ఈనెల 2వ తేదీన రాత్రి పెద్దకార్పముల గ్రామానికి చెందిన అంకాని రాములు(36) బైకు రాత్రి ముందుగా వెళుతున్న బైకులు ఢీకొట్టగా రాములుకు బలమైన గాయాలు తలగగా అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాములు, భూషిపాగా స్వామి ఇద్దరూ కలసి స్వామి యొక్క మోటార్ బైక్ పై పెద్దకొత్తపల్లి గ్రామానికి వచ్చి తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో రాత్రి ఏడున్నర గంటల సమయంలో ముందు వెళ్తున్న మరొక మోటార్ బైక్‌కు ఢీకొనగా, బైక్‌పై వెనుక కూర్చొని ఉన్న మృతుడు రాములుకు తలకు బలమైన రక్త గాయం అవ్వగా, వెంటనే నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాములు చనిపోయినాడని, మృతునికి ఒక కుమారుడు ఉన్నాడని ఆయన తెలిపారు. మృతుని తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అగ్రస్వామి, మండల మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, డప్పు కళాకారుల సంగం అధ్యక్షుడు పరుశరాముడు, మధు, విజాయ్, సురేష్, బుడుగజంగం మండల నాయకులు యాదగిరి, ఫోటోగ్రాఫర్ విజయకుమార్ నాయకులున్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారి పై మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన దీక్ష రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ, మాదిగ కళాకారుల సంఘం మండల అధ్యక్షులు ఎర్రశయని పరమేష్ మాదిగ, మండల నాయకులు ప్రశాంత్ మాదిగ, వంశి, రాజు మాదిగ, విజయ్ మాదిగ, కృష్ణ మాదిగ, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు రాము మాదిగ, జగన్, పరుశురాం, విజయ్, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

ఎండలను దృష్టిలో ఉంచుకుని పనిచేయండి

- టెక్నికల్ అసిస్టెంట్ మహాలక్ష్మి



నవతెలంగాణ - ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా పనిచేస్తున్న కూలీలు ఎండలు దృష్టిలో ఉంచుకొని జరిగే పని ప్రదేశానికి ఉదయమే కూలీలు వచ్చి పనులు చేసుకునే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ మహాలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పగిడిమారి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పని ప్రదేశం వెళ్లి ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా పనులు ఏ విధంగా చేస్తున్నారు. అని కూలీలతో అడిగి తెలుసుకున్నారు. రోజు రోజుకు ఎండలు ఎక్కువ కావటంతో ఉపాధి కూలీలు ఉదయమే వచ్చి ప్రభుత్వ నిబంధన ప్రకారం పనులు చేసుకుని వెళ్లాలని సూచించారు. కూలీల సంఖ్యను పెంచాలని ఉపాధి పనులు చేయిస్తున్న సీనియర్ మేట్ మహమ్మద్ ఇస్మాయిల్‌ను సూచించారు.

ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని యు పి ఎస్ పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జిల్లా ఉన్నత అధికారులుగా మండల అధికారులుగా ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు ఉపాధ్యాయుల బృందం స్వరూప శివాని నరసింహ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం స్మశాన వాటిక.. ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ భూమి పూజ చేశారు. సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాల కోసమే ప్రజా పాలన, గ్రామాలను అభివృద్ధి చేయడమే, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రజా పరిపాలన అన్నారు. నిరంతర పాలన పేదలకు అండదండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖరేషి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ పట్టణ అధ్యక్షుడు కుమార్, సీనియర్ నాయకులు జి గోవర్ధన్, సత్తన్న, రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణ, జంగిడి రవి, పెద్ద చింతకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

గజలేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామంలోని గజలేశ్వరి దేవి (గజలమ్మ దేవత) జాతర సందర్భంగా దేవాలయంలో బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే రాజ్ కుమార్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు, రుద్రారెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, గోపాల్ గౌడ్, ఎం.సంతోష్, కె.లక్ష్మణ్, చామ కూర నగేష్, కృష్ణ, అనిల్, గ్రామ పెద్దలు, ఓబన్న, శంకర్, వెంకటప్ప, మోహన్, వీరన్న గౌడ్, నర్సింహులు, రాఘవరెడ్డి, శివాజీ కమిటీ సభ్యులు సాయికుమార్, ఆంజనేయులు, రాజు, గోపి, భీమేష్, కావేష్, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ హౌస్ అరెస్ట్

నవ తెలంగాణ - ఊట్కూర్

చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తిప్రస్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుమంగళ అసలు అసెంబ్లీ కార్యక్రమానికి బుధవారం బయలుదేరుతుండగా ముందుస్తూ గా ఆమె ఇంటిదగ్గర పోలీసు హౌస్ అరెస్ట్ చేసినట్లు ఆమె ఒక ప్రకటన తెలిపారు హౌస్ అరెస్ట్ చేయడం సరైనది కాదని ఆమె ఖండించారు.

(ఐద్వా) జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - నారాయణపేట

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కంది కొండ సమక్షంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గా జి.రాజేశ్వరి, సమ్రీన్ లతో పాటు 17 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంది కొండ గీత మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజు రోజుకు దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు .కేంద్రంలో బిజెపి అధికారంలో కి వచ్చాక మహిళలకు రక్షణ కరువైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ లకు రక్షణ కల్పించడంలో విఫల మౌతున్నాయని విమర్శించారు. అనంతరం ఐద్వా జిల్లా కమిటి అధ్యక్షులుగా జి.రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా సమ్రీన్, జిల్లా కమిటి సభ్యులుగా కవిత, రాధమ్మ, బాలమణి, అనుసూయ, ఆశమ్మ, లలిత, కృష్ణవేణి, అశలత, రూప, లక్ష్మమ్మ, కవిత, అనుసూయలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

- జీ.పీ కార్యదర్శి చాణిక్య రెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

ఎండాకాలం మొదలవుతున్న సందర్భంగా నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో నీటి సమస్య రాకుండా, గ్రామ కార్మికులు గ్రామంలో సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమస్యలు తన దృష్టికి తీసుకు రావాలని జీపీ కార్యదర్శి చాణిక్య రెడ్డి కార్మికులకు సూచించారు. కాలనీలో నీటి సమస్యలున్న ప్రాంతాలను పరిశీలించి వెంబడే సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఎక్కడన్నా పైపులు లీకేజీ ఉన్నచో వెంబడే రిపేరు చేయాలని తెలిపారు. ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ప్రజలు కూడా ఎండాకాలం కాబట్టి నీటిని వృధాగా పారబోయ కుండా జాగ్రత్త గా వాడాలని అన్నారు. మిషన్ భగీరథ కు సంబంధించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలి

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

నవ తెలంగాణ - ఊట్కూర్

పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత శాతం వచ్చేటట్టు చూడాలని నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై ఆయన మాట్లాడుతూ సమాధానం రాబట్టారు. పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాబోధనలు ఎలా చెప్తున్నారు చెప్పిన అంశాలు విద్యార్థులకు అర్థమవుతున్నాయా లేవా అనే అంశాలపై ఆరాధించారు కొంతమంది విద్యార్థులు చదువులో స్లో ఉన్న అలాంటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారు చదువులో రాణించే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధనలు చేయాలని సూచించారు పాఠశాలకు వచ్చే గ్రౌండ్స్ (నిధులు) అడిగి తెలుసుకున్నారు. నిధులను వాడే విధానంపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వండించాలని సూచించారు. ప్రతినిత్యం నాణ్యత గల మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు అందే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్పీ

- ట్రాఫిక్ పోలీసులు

నవతెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ చౌరస్తా లో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్ కి వచ్చి పోయేటప్పుడు ఏమర పాటుగా ఉంటే మనకు తెలియకుండానే దొంగతనాలు చేస్తున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఇంట్లో పెద్దవాలకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి



వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమాన తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు.

వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఇమాన్యులు, మోహన్ లాల్, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం

జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్

నవతెలంగాణ - ఊట్కూర్



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా బడ్జెట్‌లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటన లో కోరారు. కల్లుగీత కార్మికుల ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే వారందరికీ వెంటనే పంపిణీ చేసి ప్రమాదాలను నివారించాలని మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రక్షణ కవచం స్కీం ను ప్రారంభించి 9 నెలలు గడిచిన స్కీం పూర్తిగా అమలు కాలేదని ఆరోపించారు. రెండు లక్షల మందికి పైగా ఇవ్వాల్సిన రక్షణ కవచాలను కేవలం 18 వేల మందికి మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. 9 నెలలు గడిచిన ఇంకా పూర్తిస్థాయిలో స్కీం ను అందించక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడ్డారని వాటిలో 43 మంది మృతి చెందారని వారికి ఎక్స్ గ్రేషియా తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవిందన్న గీత కార్మికుడు రక్షణ కవచం వాడటం వల్ల తాటి చెట్టు పైనుండి జారిపడినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అందరికీ కూడా ఈ కవచం అందిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని ఆశ భావం చేశారు. గత మూడు సంవత్సరాల నుండి తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన 66 మందికి హైదరాబాద్ నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శివ విజయ్ కుమార్ గౌడ్ ఉచిత వైద్యం అందిస్తున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల సందర్భంగా సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ చేసుకొని బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల తెలిపిన వారిలోగౌడ సంఘం నాయకులు సురేందర్ గౌడ్, రవిగౌడ్, వెంకప్పగౌడ్, నారాయణ గౌడ్, నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ - నారాయణపేట

జగిత్యాల ఆశావర్కర్ పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి ఆమెకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆశా యూనియన్ కోటకొండ పీహెచ్‌సీ నాయకురాలు రాధిక డిమాండ్ చేశారు. నారాయణ పేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో సబ్‌సెంటర్ ముందు బుధవారం భోజన విరామం సమయంలో ప్లే కార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ మహిళలపై దాడులకు హింసలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని, రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నేతలు కృష్ణవేణి, నరసమ్మ, మంజుల, వెంకటేశ్వరి, జయమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు ఆకర్షణకు గురికావొద్దు

- షీ టీమ్ పోలీసులు

నవతెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సాయి విజయ నగర్ కాలనీలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, విద్యార్థి దశలో ఆకర్షణకు గురికారాదని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్ మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ ఫోన్ లో బ్యాడ్ మెసేజ్ మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాల రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పూర్తి కాకుండానే మధ్యలో ఆపేసి ప్రేమ, వ్యామోహం అంటూ తెలిసి తెలియని వయసులో ఆకర్షణకు గురై ప్రేమ పేరుతో లేచి పోవడం జరుగుతుంది. అలాంటి వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తున్నారని, వాళ్లను దృష్టిలో ఉంచుకొని అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. పరీక్షలు పూర్తయిన తర్వాత కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ కావాలని, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, రీడింగ్ బుక్స్ మొదలగు వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైన, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నం. 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. AHTU మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకు పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం లో షి టీమ్ పోలీసులు బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైల్డ్ వెల్ఫేర్ పై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ - మక్తల్

ఆడపిల్లల పట్ల దురుసుగా వ్యవహరిస్తే ఫోక్సో యాక్టివ్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జిల్లా లీగల్ ఆఫీసర్ హెచ్చరించారు. బుధవారం మఖ్తల్ పట్టణం లోని బీసీ గురుకుల దగ్గర ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా జిల్లా లీగల్ ఆఫీసర్ కవిత, అడ్వకేట్ మాట్లాడుతూ. పిల్లలకు సమస్యల్లో (చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్, వివిధ రకాలుగా బడికి దూరమైన పిల్లలు) ఉన్నప్పుడు 1098 అనే చైల్డ్ హెల్ప్ లైన్ కి ఏ టైంలో అయినా కాల్ చేసి పిల్లల వివరాలు చెప్పాలి. ఆ వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇది 24/7 ఉంటుంది అదేవిధంగా 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆడపిల్లల పట్ల దురుసుగా వ్యవహరిస్తే ఫోక్సో యాక్టివ్ ప్రకారం వాళ్లకు కఠినమైన చర్యలు ఉంటాయని, ఎడ్యుకేషన్ యాక్ట్ గురించి వివరించడం జరిగింది. లీగల్ యాడ్స్ గురించి ఆర్ఫన్స్ ఏమి అర్ఫంస్ గురించి వివరించడం జరిగింది. ఇందులో భాగంగా చైల్డ్ మ్యారేజ్ యాక్టీవ్ గురించి చైల్డ్ లేబర్ యాక్ట్ గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యా రాణి కౌన్సిలర్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఎం.జె.పి స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫి పై చర్యలు తీసుకోవాలని పేట బార్ అసోసియేషన్ తరపున హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి, హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కు ఫిర్యాదు చేశారు. పేట జిల్లా జడ్జి న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ కించ పరుస్తూన్నారని, కోర్టులో సిబ్బంది నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని, కోర్టు సామాగ్రి కొనుగోలులో అవినీతికి పాల్పడ్డారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా జడ్జి వైఖరిని నిరసిస్తూ బుధవారం 5వ రోజు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా కోర్టు విధులను బహిష్కరించారు. జిల్లా జడ్జి రఫీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని క్రమశిక్షణ రహితంగా క్లైంట్లను, న్యాయ వాదులను కించపరుస్తూన్నారని అందుకు నిరసనగా విధులు బహిష్కరించాలని విధుల బహిష్కరణ బార్అసోసియేషన్ అధ్వర్యంలో గత 5 రోజులుగా నిర్వహి స్తున్నామని బార్అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జడ్జి వ్యవహారంపై చర్యలు తీసుకో వాలని అంతవరకు పోరాటం చేస్తా మని అన్నారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, కార్యదర్శి భీమ్ రెడ్డి, న్యాయవాదులు రఘువీర్ యాదవ్, సీతా రామారావు, సలీం, అమిరొద్దిన్, మల్లికార్జున్, సతీష్, మదన్, కుర్మన్న గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ నరసింహనాయుడు

నవతెలంగాణ - మక్తల్



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం బ్యాంకులో రెండు లక్షల పైన అప్పులు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెపడ్డం హాస్యాస్పదమని, హామీలు నెరవేర్చని ప్రభుత్వంపై రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గ మీడియా కన్వీనర్ నరసిం హనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం పెట్టుబడులు కూలీల రేట్లు అధికంగా పెరగడంతో పంటల ద్వారా వచ్చిన డబ్బులు అసలుకే సరిపో లేదని వారు తెలిపారు. పెట్టుబ డుల కోసం ప్రైవేటు వాళ్లతో అప్పు చేయడం వలన వడ్డీలు కట్టలేక పోతున్నామని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని చేతగాని ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్ను కున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హామీలు నెరవేర్చమని కాంగ్రెస్ ప్రభుత్వం తో రుణమాఫీ కాక రైతులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి రెండు లక్షల రుణమాఫీని రైతులకు చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలి

నవతెలంగాణ - దామరగిద్ద



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని జిల్లా రైతుబంధు అధ్యక్షులు భీమయ్యగౌడ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఎస్సీ వర్గీకరణ అమలుకు చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా దామరగిద్ద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు పరిచేటంత వరకు దీక్షలో పాల్గొంటున్న దళిత సోదరులకు మద్దతుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొంబాయి రాములు, మాజీ జెడ్పీటీసీ రవీంద్రనాథ్, మాజీ ఎంపీపీ బక్క నరసప్ప, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షులు బర్ల ఆనంద్, మండల ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, మండల ప్రచార కమిటీ నాయకులు జీకే వెంకటప్ప, మాజీ ఎంఆర్పీఎస్ అధ్యక్షులు ఆర్టిస్ట్ వెంకటప్ప, మండల సీనియర్ నాయకులు రవీందర్, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు భీమప్ప, హను మంతు, బక్క మాణిక్యప్ప, వెంకటేష్, వెంకటప్ప, గోవిందు, నర్సప్ప, బొంబాయి బాబు, దేవప్ప తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాలు అరికట్టాలి : గ్రామస్తులు

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల సర్వే నెంబర్లు 400, 401, 402, 403, 404, 410, 310 గల భూములలో ఏదో ఒక రకంగా భూ కబ్జాలు జరిగాయని ప్రభుత్వ భూములు, దేవదాయ శాఖ భూములు కూడా ఆక్రమించి వెంచర్లు ఏర్పాటు చేశారని, ఇట్టి భూముల్లో టీఫన్ ప్రకారం సర్వే నిర్వహించి కబ్జాకు గురైన భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఊరుకొండ గ్రామస్తులు ఆరోపించారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపి ప్రభుత్వ భూములను కాపాడాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రామ్‌కోటికి అందజేశారు. కబ్జాకు గురైన భూముల్లో స్మశాన వాటికలు, నక్ష బాటలు, డొంక బాటలు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

మహిళా సాధికారతకు తోడ్పడాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుంచి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహి స్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీవోలు, తహసీల్దార్ లుగా విధులను నిర్వహిస్తున్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుందన్నారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడుతోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగు పరుచుకోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు, వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ, తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు. ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని అన్నారు.మహిళలు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని, సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరా గాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందుకు సాగుతారని అన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు, మహిళా ఉద్యోగినులకు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో సెమినార్లు ఎంతో ఉపయోగకరం : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో సెమినార్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడేలా విద్యను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ కళాశాలలో వృక్షజీవితం, మానవ సంక్షేమంపై జీవ విజ్ఞాన దృక్పథాలు పై ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలలో నేర్చుకునే విషయాలను నిజజీవితంలో ప్రయోగించి, సమాజానికి ఉపయోగపడేలా చేయాలన్నారు. ఇలాంటి సెమినార్లను పూర్తిగా ఉపయోగించుకుని, కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. మొక్కలు మానవ సంక్షేమానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయని, ముఖ్యంగా ఔషధ గుణాలు కలిగిన మొక్కలపై పరిశోధనలు చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. మొక్కల నుంచి వృద్ధి చెందే ఉత్పత్తులను శాస్త్రీయంగా పరిశోధనలు చేసి గుణాత్మకమైన ఆహారాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. గద్వాల్ నుంచి ఎస్‌బీఐ చైర్మన్ లాంటి గొప్ప వ్యక్తులు వచ్చినట్లు, భవిష్యత్‌లో ఇక్కడి విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి, భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, మీరు ఇతరులకు రోల్ మోడల్‌గా నిలిచేలా కృషి చేయాలన్నారు. అనంతరం సెమినార్‌లో పోస్టర్ ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.స్వర్ణ లత బోటనిస్ట్,బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, డా.ఎస్. ఖలందర్ బాషా ప్రిన్సిపాల్, డా.సుదీర్ కుమార్, సహ వ్యవస్థాపకులు బయోజెనిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డా.చంద్ర శేఖర్ వ్యవస్థాపకులు చందు బయాలజీ క్లాసెస్, డా.ఎస్. కర్నాకర్ కన్వీనర్, విభాగాధిపతి బోటనీ విభాగం, ఏ. రాధిక, ఐ.క్యూ.ఎ.సీ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

- డీసీఈబీ సెక్రెటరీ ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ - అలంపూర్

10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీసీఈబీ సెక్రెటరీ ప్రతాపరెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ హైస్కూల్ , అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(హెచ్‌ఎస్) లో నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గణిత పరీక్ష జవాబు పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీఈఆర్టీ నిబంధనల మేరకు.. పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల పరీక్షలు వచ్చేనాటికి సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

- మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖరరావు



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణ ప్రజలు పన్నుల సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖరరావు అన్నారు. బుధవారం అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో 2024-2025 సంవత్సరముకు సంబంధించిన పన్ను బకాయిలు ఉన్న వార్డులలో ఇంటింటికీ తిరుగుతూ పన్నులు వసూలు చేశారు. ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పన్నులు చెల్లించాలని ఆయా కార్యాలయాల అధికారులను కోరారు. ఎల్‌ఆర్‌ఎస్ 25 శాతం డిస్కౌంట్ గురించి టౌన్ ప్లానర్ కురుమయ్య ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు రామకృష్ణ, శరత్ బాబు, రహమతుల్ల, రామచంద్రుడు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్
- విద్యార్థినులకు కంటి అద్దాల పంపిణీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలను స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ సంతోష్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్ర మాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి చదువుకుంటున్నా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహి ంచి 1784 ముందు విద్యార్థులు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.మొదటి విడతగా 361 మంది విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు మొదటి విడ తగా కంటి అద్దాలను పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆర్‌బీఎస్‌కే పథకం కింద విద్యా ర్థులకు కంటి సమస్యలు, అనిమియా ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యనిపులతో గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యా కోసం జిల్లాలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతి మండలంలో పదవ తరగతి అనంతరం ఇంటర్, డిగ్రీ విద్యతో పాటు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాపరంగా వెనుకబడిన గట్టు కేటీ దొడ్డి మండలాల నుంచి 9 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం జరిగిందని, ఒక విద్యార్థికి గద్వాల మెడికల్ కళాశాలలోనే సీట్ లభించింది అని అన్నారు.విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు సరిపోవడం లేదని ఒక విద్యార్థి జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం, ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి నిధులు కేటాయించి మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలు బాగా రాసి 10జీపీఏ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కా రానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో వైద్యాధికారులతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కేటి దొడ్డి మండలంలో 25 ఎకరాల స్థలంలో రూ. 200 కోట్లతో గురుకుల పాఠశాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కృషితో జిల్లాలోని అన్ని మండలాలలో 40 శాతం విద్యను అభివృద్ధి పరచడం జరిగిందని, ఇందులో భాగంగా గట్టు మండలంలోని 9 మంది విద్యార్థులు మెడిసిన్ కు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాలతో పాటు ప్యారా మెడికల్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి విద్యను అందించేందుకు ప్రోత్సహించి పాఠశాలలకు పంపాలని కోరారు. జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల తప్పా అన్ని రకాల కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత విద్యకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల జిల్లాలోని అన్ని సదుపాయాలతో ఉన్నత విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధనకు పోరాడుదాం

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐద్వా 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా సెంటర్‌లో ఐద్వా జెండా ఆవిష్కరణ, సమానత్వం కోసం, మహిళా రక్షణ కోసం చెయ్యెత్తి చాటుదాం మహిళల హక్కులకై పోరాడుదాం.. గద్వా ల జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం ఎదుట అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. నర్మద ఐద్వా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1981 మార్చి 12 వ తేది లో మద్రాసు నగరంలో మొట్ట మొదటి మహాసభ జరిగిందని, ఆ మహాసభలోనే ఐద్వా ఏర్పడిందన్నారు. అంతకు ముందు అనేక రాష్ట్రాల్లో వివిధ పేర్లతో మహిళా సంఘం పని చేస్తూ వచ్చిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘంగా పని చేసిందన్నారు.1981 లో జరిగిన మొదటి మహాసభతో అఖిలభారత స్థాయి రూపం తీసుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఏర్పడిందన్నారు. ప్రజాసమ్యం , సమానత్వం, స్త్రీ విముక్తి అనే నినాదం తో అప్పట్నుంచి పని చేస్తూ వచ్చిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పట్టణాల్లో గ్రామాల్లో ఉన్న సాధారణ మహిళలను సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యం పెట్టుకుందని తెలిపారు. స్త్రీ , పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, అట్లాగే ప్రజాస్వామ్యం, సమాన హక్కుల కోసం సమాజంలో మహిళా పై ఉన్న అన్ని రకాల అణిచివేతల్ని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగంలో స్త్రీ , పురుషులకు అనేక హక్కులను ప్రకటించిన ఇప్పటికి సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. స్త్రీ ,పురుషుల మధ్య సమానత్వం లేదుని, విద్య, వైద్యం ఉపాధిలో ఇంకా స్త్రీలు వెనకబడే ఉన్నారన్నారు. చట్టరీత్యా హక్కులున్నా అవేవీ కూడా స్త్రీలకు అందుబాటులో లేవని, వీటికి తోడు అత్యాచా రాలు వరకట్నపు మరణాలు, కుటుంబంలో హింస , బలవంతపు పెళ్లిలు , బాల్యవివాహాలు ,బహు భార్యత్వం వంటి అనేక సమస్యలు స్త్రీలను వేధిస్తు న్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో స్త్రీలు తమకు తాము సంఘటితం కావాలని, మహిళల హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలను చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఇతర ప్రజా సంఘాలతో కార్మికులు రైతులు యువత విద్యార్థులు వంటి సాధారణ ప్రజా సంఘాలతో కలిసి మెలిసి పనిచేస్తూ ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాలన్నారు. భారత దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఇప్పటికే మహిళలకు భద్రత లేని పరిస్థితుల్లో ఉన్నామని, దీనికి కారణం సినిమాలు, సీరియల్స్ రకరకాల వెబ్సైట్లు, బెల్ట్ షాపులు, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలతో పాటు మానవ సంబంధాలు దెబ్బతినడంతో ఇలాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వీటిని అరికట్టేందుకు సమగ్రమైన ప్రతిపాదకన చట్టాలు చేయాలని , రాబోయే రోజుల్లో మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేకుండా పోతుందని, మహిళలు జరుగుతున్న పరిణామాల మీద స్వేచ్ఛ, సమానత్వం , హక్కుల పరిరక్షణకు మహిళలు ప్రజా ఉద్యమాల్లోకి రావాలని వారికి అండగా ఐద్వా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు రాణి, పద్మ, సునీత, కాంతమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ, త్రాగు నీరు,ఇందిరమ్మ ఇళ్లు, ఎల్.ఆర్.ఎస్. పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను మొదటి ప్రాధాన్యత క్రమంలోవేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల అమలు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా లేకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే పంచాయతీ కార్యదర్శులు ఎం.పీ.డీ.ఓ. కు వెంటనే సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులను ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని, ఇండ్ల నిర్మాణపు పనుల ప్రక్రియలో వేగం పెంచాలని సూచించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అర్హులైనవారికే ఇళ్లు కేటాయించారని నిర్ధారించుకోవాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని, క్రమబద్ధీకరణ కోసం చెల్లింపుల కోసం ప్రోత్సహించి వచ్చిన దరఖాస్తులను వెంటనే ఉత్తర్వులు జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు ,ఇంచార్జ్ డీపీఓ నాగేంద్రం,ఎం.పి.డి.ఓ లు, పంచాయితీ సెక్రటరీ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలందర్ భాష అధ్యక్షతన బోటనీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "అన్విల్లింగ్ ద లైఫ్ సైన్స్ ప్రాస్పెక్టివ్స్ అండ్ ప్లాంట్స్ అండ్ హ్యూమన్ వెల్ఫేర్" అనే అంశంపై వన్డే నేషనల్ సెమినార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూమి పైన చెట్లను, జంతువులను, మొక్కలను పరిరక్షిం చుకోవాలని, లేకపోతే మానవ మనుగడ ఉండదని, గతంలో గాలి, నీరు కొనుక్కోవా లంటే ఆశ్చర్యం పోయేవాళ్లం.. ఇప్పుడు అదికొనుక్కుంటున్నాం. ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్‌లో ఆక్సిజన్ , నీటితో పాటు ఇంకా ఏమేమి కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందోనని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ చేస్తూ మొక్కలను జంతు వులను పరిరక్షించుకుంటే మానవ మనుగడ సుఖవంతంగా ఉంటుందన్నారు. ప్రతి పౌరుడు కనీసం మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలని కోరారు. బొటానికల్ లిస్ట్ బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా స్వర్ణలత మాట్లాడుతూ భూమిని సంరక్షించుకోవాలని, లేని యెడల మానవ మనుగడ ఉండదని గ్రాఫి దేసి కుటుంబానికి చెందిన "లైకెన్స్" పై విస్తృతంగా పరిశోధనలు చేస్తున్న విషయాన్ని అలాగే హెర్బెరియంను ఏ విధంగా తయారుచేసి నిల్వ ఉంచుకోవాలో వివరించారు. కో ఫౌండర్ ఆఫ్ బయో జెనిక్ ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫ్ హైదరాబాద్ డాక్టర్ జి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మొక్క యొక్క కాండం, వేర్లు పత్రాల నుంచి మెడిసినల్ ప్రాపర్టీస్ ను ఏ విధంగా ఎక్స్ట్రాక్ట్ చేయాలో ప్రయోగపూర్వకంగా వివరించారు. చందు బయాలజీ క్లాసెస్ ఫౌండర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లైఫ్ సైన్స్ విద్యార్థులకు భవిష్యత్తులో కలిగే ఉద్యోగ అవకాశాలను గురించి, పీహెచ్డీ రీసెర్చ్ అంశాలను గురించి దేశంలో ప్రఖ్యాతిగాంచిన వివిధ సంస్థలలో ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఔషధ మొక్కలు వాటి ప్రాముఖ్యత, ప్రస్తుత సమాజంలో జనాభాలో వచ్చే వివిధ రుగ్మతలకు మెడిసినల్ ప్లాంట్ ద్వారా ఏ విధంగా నివారించుకోవచ్చునో వివరించి, డిపార్ట్మెంట్ ఆఫ్ బాటనీ కన్వీనర్స్, కో కన్వీనర్స్ను నేషనల్ సెమినార్ నిర్వహించిన సందర్భంగా వారిని అభినందించారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ మొక్కలను జంతువులను పరిరక్షించుకోవాలని, వాటి నుండే మనిషికి కావలసిన మెడిసిన్స్, బట్టలు, ఆహార పదార్థాలు, కాస్మోటిక్స్ వంటి ప్రతిదీ కూడా వాటి నుంచే పొందడం జరుగుతుందని, చెట్లను, జంతువులను పరిరక్షిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నేషనల్ సెమినార్ లో వివిధ అంశాలపై పరిశోధన పత్రాలను సమర్పించి పీపీటీ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చంద్రమోహన్, ఐకుఎసి కోఆర్డినేటర్ ఏ రాధిక, నేషనల్ సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఎస్ కరుణాకర్, కో కన్వీనర్ డాక్టర్ ఆర్ నాగేంద్రం, డాక్టర్ జీ గణేష్ నాయక్ , సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కే సత్తన్న, సత్యమ్మ వీ సురేందర్ రెడ్డి, ఎంహెచ్ నాగభూషణం పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి
- రైతులకు 200 ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ

నవతెలంగాణ - ధరూర్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి అన్నారు. బుధవారం ధరూర్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద రైతులకు సంబంధించిన 200 ట్రాన్స్‌ఫార్మర్ల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి పంపిణీ చేశారు. గద్వాల నియోజకవర్గం లో 7 గ్రామాలలో నూతన సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుంచి ఈ ప్రాంతంలోని రైతుల కష్టాలను తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యంగా తాగునీరు ,విద్యుత్ వంటి సమస్యలతో ఎంతోమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో రూ.200 కోట్లతో దాదాపుగా 500 పైగా ట్రాన్స్‌ఫార్మర్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు నీరు, విద్యుత్ సమస్యను లేకుండా కొంతమేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి విద్యుత్‌శాఖ మంత్రుల నేతృత్వంలో రైతులకు 24 గంటల కరెంటు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో పదవ తేదీ వరకు ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు విడతల వారీగా నీటిని అందించే విధంగా తనవంతు కృషి చేస్తానని రైతులు ఎవరూ కూడా అధైర్యపడ వద్దని అన్నారు. కొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందని, త్వరలోనే వాటిని సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకొని గ్రామాలలోలో ఓల్టేజ్ సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి మీ అందరి ఆశీస్సులతో మరొక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందు కు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యేకు అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్లు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ఉరుకుందు, మహబూబ్, నవీన్ రెడ్డి, శ్రీరాములు, కురుమన్న, వీరన్న గౌడ్, నాగన్న, గోపి, మొయినుద్దీన్, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు గేటు ఏర్పాటు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ప్రధానమంత్రి స్కూల్ రైసింగ్ ఇండియా 2వ విడతగా సెలెక్ట్ అయినా మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ ప్రధాన ద్వారంకు గేటు అమర్చడంతో పాటు గేటుపైన పీఎం శ్రీ లోగోతో కూడిన పేరు బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పాఠశాల పీఎం శ్రీకు సెలెక్ట్ కావడం వల్ల త్వరలో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని, అటల్ తింకరింగ్ ల్యాబ్రేటరీ, కంప్యూటర్ ల్యాబేరేటరి ప్రారంభించాబోతున్నామని, అంతకంటే ముందు దాతల సహకారంతో సరస్వతి కళావేదిక విద్యార్థుల తాగునిటీ అవసరాలను తీర్చే వాటర్ ప్యూరీఫైడ్ ప్లాంటును నిర్మించడం జరిగిందని అన్నారు. ఇంకా గ్రామస్తుల, పెద్దల సహాయ, సహకారాలు పాఠశాల అభివృద్ధికి తోడైనాట్లయితే భవిష్యత్‌లో మండలంలోనే పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు , ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.